# అబద్ధాలతో ప్రజలను మోసం చేయలేరు

## ప్రోటోకాల్ పాటించని కమిషనర్ ను సస్పెండ్ చేయాలి
## బిజెపి రాష్ట్ర నేత నామాజీ హెచ్చరిక

**నారాయణపేట టౌన్, వుదయం**

గతంలో బి ఆర్ ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ నారాయణ పేట ప్రజలపై రాళ్లు వేసి అబ ద్ధాలతో మోసం చేశారని ఇప్పుడు అబద్ధాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నా రు.శనివారం నారాయ ణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బిజెపి రాష్ట్ర సీనియర్ కే.రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ లతో కలిసి మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు గడిచిన ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించా రు.రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహ రి వచ్చి సాధ్యం కాని హామీ లు ఎన్నో ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు. తమ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి మీరు తిరిగే నారా యణపేట మక్తల్ రోడ్డు



ను చూస్తే మీరు సాధించిన అభి వృద్ధి మీకే అర్థమవుతుందని అన్నారు.డిసిసి మాజీ అధ్య క్షుడు శివకుమార్ రెడ్డి కి చిట్టెం కుటుంబం గురించి మాట్లాడే అర్హత లేదని అన్నా రు.కాగా శుక్రవారం నారాయ ణపేట లో జరిగిన ప్రభుత్వ కార్యక్రమాన్ని కాగ్రెస్ పార్టీ కార్యక్రమంగా మార్చారని మండిప డ్డారు. ఈ కార్యక్రమా నికి ఏర్పాటు చేసిన బ్యానర్ లో కేవలం మంత్రికి మాత్రమే స్వాగతం పలికి ఎంపీ డి కే.అ రుణ పేరును విస్మరించారని అలాగే ఎమ్మెల్సీ ఫోటో సైతం పెట్టకుండా ప్రోటోకాల్ విస్మ రించారని అన్నారు. అంతే కాకుండా వేదిక మీద పార్టీ నాయకులను కూర్చోబెట్ట డం,అదే వేదిక మీద కాంగ్రెస్ పార్టీ చైర్మెన్ పేరును ప్రకటిం చడం ఎంత వరకు సమంజస మని ప్రశ్నించారు.అలాగే పోలీసులు నిర్వహించిన రోడ్డు భద్రత కార్యక్రమంలో కేవలం కాంగ్రెస్ నాయ కులను మాత్రమే ఆహ్వానించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

జిల్లా లో 30 యాక్ట్ అమలులో ఉన్న కాంగ్రెస్ ర్యాలీ ఎలా నిర్వహించారని ప్రశ్నించారు. దీన్ని బట్టి చూస్తే అధికా రులు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ కి కొమ్ము కాసే పరిస్థితి ఉందన్నారు.వెంటనే కలెక్టర్ స్పందించి మున్సిపల్ కమిషనర్ ను వెంటనే సస్పెం డ్చేయాలని, పోలీసుల తీరుపై ఎస్పీ స్పందించాలని డిమాం డ్ చేశారు. లేకపోతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిం చారు.

## మాజీ కౌన్సిలర్ హరికృష్ణగౌడ్ పరామర్శించిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ



**అందోల్, వుదయం**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా అందోల్ – జోగిపేట మున్సిపా లిటీ మాజీ కౌన్సిలర్ హరికృష్ణ గౌడ్ ఇంటికి స్వయంగా వెళ్లి పరామర్శిం చారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న 4వ వార్డు మాజీ కౌన్సిలర్ హరికృష్ణ ఆరోగ్య పరి స్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ.

# నైపుణ్యాభివృద్ధే భవితకు భరోసా

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సీనియర్ డేటా సైంటిస్ట్ ప్రవీణ్ కుమార్

**రుద్రారం, వుదయం:**

పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కృత్రిమ మేధస్సు, డేటా సైన్సులో నైపుణ్యాభివృద్ధి సాధించాలని, అప్పుడు ఉద్యోగాలే మనను వెతుక్కుంటూ వస్తాయని అమ్జెన్ ఇండియా సీనియర్ డేటా సైంటిస్ట్, ఏఐ లీడ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితం, గణాంకాల విభాగం ఆధ్వర్యంలో 'నేర్చుకోవడానికి, నిర్మించడానికి, వినియోగించడానికి అవసరమైన కృత్రిమ మేధస్సు ప్రాథమికాంశాలు' అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.డేటా సైన్స్, అనలిటిక్స్, కృత్రిమ మేధస్సులో దాదాపు 14 ఏళ్లకు పైగా ఆయనకున్న పరిశ్రమ అనుభవాన్ని ఉపయోగించి, ప్రవీణ్ కుమార్ వాస్తవ ప్రపంచంలో కృత్రిమ మేధస్సు పరిష్కారాలను నేర్చుకోవడం, నిర్మించడం, వినియోగించుకోవడంపై ఆచరణాత్మక విధానాలతో కూడిన విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. పరిశ్రమ అంచనాలు, ఆరోగ్య



సంరక్షణ, కేంద్రీకృత కృత్రిమ మేధస్సు వినియోగం, జనరేటివ్ ఏఐలో ఉద్భవిస్తున్న ధోరణులను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఇది విద్యార్థులకు ఆ రంగంలో ప్రస్తుత, భవిష్యత్తు అవకాశాలపై స్పష్టమైన దృక్పథాన్ని ఏర్పరచింది.ఈ కార్యక్రమంలో గీతం, ఇతర కళాశాలల ఎమ్మెస్సీ డేటా సైన్స్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు దాదాపు 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ బీ.ఎం.నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా హాజరయ్యారు. పరిశ్రమ–విద్యా సహకారాన్ని బలోపేతం చేయడంలో గీతం నిబద్ధతను వారు ప్రోత్సహించారు.

ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని గణిత, గణాంక విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి సమన్వయం చేశారు.

# వ్యవసాయ యాంత్రీకరణతో అధిక ఉత్పత్తులు

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా, వుదయం**

ఆధునిక వ్యవసాయంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలకపాత్ర పోషిస్తుందని.. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందిస్తుందని.. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు సబ్సిడీ పైన మంజూరైన వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను శనివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం



చేయడం మూలంగా తక్కువ దిగుబడి తోపాటు అధిక ఖర్చు మూలంగా రైతు నష్టపోతున్నారని తెలిపారు. కృత్రిమ మేదస్సు ద్వారా తయారైన యంత్రాలు వాడకం ద్వారా సాగు వ్యయం తగ్గడంతో పాటు ఉత్పత్తుల పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి యంత్ర పరికరం పై ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా 64 మంది రైతులకు 20 లక్షల రూపాయల సబ్సిడీతో 27 లక్షల రూపాయల విలువైన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలిమల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి మనోహర, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# బాలికలే దేశ భవిత ఆదరించడం అందరి బాధ్యత

## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి



**నారాయణపేట టౌన్, వుదయం**

భవిష్యత్తు అంతా బాలికలదేనని వారిని ఆదరించడం అందరి బాధ్యత అని నారాయణపేట ప్రిన్సిపా ల్ జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనోజ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా శనివారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట ఆధ్వర్యంలో నారాయణపేట గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లో బాలికలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనోజ్ మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పఢావో వంటి ప్రభుత్వ పథకాలు బాలికల రక్షణ, విద్యకు ఎంతగానో తోడ్పడుతు న్నాయన్నారు. దీనిని మనం విజయవంతం చేయాలనీ, బాలికలు సమాజంలో ఒక ముఖ్యమైన భాగం. వారు భవిష్యత్తులో నాయకులు, తల్లులు, సమాజంలో మార్పు తీసుకు రావడానికి కీలక పాత్ర పోషిస్తార న్నారు. బాలికలకు విద్య, ఆరోగ్యం, సాధికారత ను అందించడం ద్వారా, మనం వారిని స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో, సమాజం లో సానుకూల మార్పు తీసుకురావడానికి సిద్ధంగా ఉండేలా చేయవచ్చునని అన్నారు. సమాజంలో బాలి కలు ఎదుర్కొంటున్న సమస్య ల్ని పరిష్కరిస్తూ. బాలురు, బాలికల మధ్య అసమాన తలను దూరంచేసేలా విద్యా ర్థులో అవగాహన కలిగించేం దుకు జరుపుతున్నదే ఈ ప్రత్యేక దినోత్సవం జరుపు కుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా బాలికలకు ఉండే హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాలపై అవగాహన కలిగిస్తూ అలాగే బాలికల సంఖ్యను పెంచేందుకు ఏం చెయ్యాలో వివరించారు. దేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అస మానతలపై, ఆడపిల్లల హక్కుల గురించి, బాలికలకు తగిన రక్షణ, ఆరోగ్యకర వాతావరణం కలిగించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో చర్చించారు. ఆడపిల్లల పట్ల తల్లిదండ్రుల ఆలోచనా ధోరణి మారాలని అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి అవగాహనా కల్పించారు. రక్షణ కోసం కొన్ని ప్రత్యేక పథకాలు కూడా కల్పించారు. వాటిలో ముఖ్యమైనవి ధన లక్ష్మీ పథకం, బాలికలు మన కుటుంబానికి, సమాజానికి వెన్నెముక. వారు చదువు కుంటే, కుటుంబం మొత్తం చదువు కుంటుంది, సమాజం బాగుపడుతుందన్నారు. లైం గిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్సో చట్టం) సామా జిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగా హన కల్పించారు. 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయము పొందా వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మి పతి గౌడ్, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసెడెంట్ నందు నామాజీ , డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కరిష్మా , చైల్డ్ హెల్ప్ లైన్ కో–ఆర్డినే టర్ నరసింహ , పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పార లీగల్ వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లా అన్ని మున్సిపాలిటీలలో పోటీ చేయనున్న జనసేన పార్టీ

**నారాయణపేట టౌన్ వుదయం**



నారాయణపేట జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో జనసేన పార్టీ పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని శాసనపల్లి రోడ్డు లో గల లక్ష్మి ఫంక్షన్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచు కొని ముందస్తుగా నారాయణపేట జిల్లా కేంద్రం లో జనసేనపార్టీ రాష్ట్ర అడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో తెలం గాణా రాష్ట్ర నాయకులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మున్సిపల్ ఎన్నికల కో ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్య అతిథి గా హాజరు అయ్యి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ ను ప్రకటించారు.నారాయణపేట జిల్లా అన్ని మున్సిపల్ కేంద్రాలలో జనసేన పార్టీ పోటీ చేయాలని ఆ పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పోటీల లో దిగుతున్నట్లు వారు తెలిపారు. పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీ గల వ్యక్తి అలాంటి వ్యక్తి అడుగు జాడల్లో నడు స్తూ జనసేనపార్టీ సిద్ధాంతాలను ముం దుకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్క జన సైనికుని పై ఉందన్నారు. మున్సిపల్ ఎలక్షన్ లో కష్టపడి క్రమశిక్షణ తో మెలిగి జనసేన పార్టీ నుండి పోటీ చేయాలనుకునే వారికి మా పార్టీ నుం డి బి ఫామ్ లు ఇస్తాం అని చెప్పారు. స్థానికంగా మంచిగా కష్టపడే వ్యక్తి మక్తల్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంట గౌడ్ ఉన్నారని ఆయన అన్నారు. సుమారు ఇరవై మంది అభ్యర్థులు అప్లికేషన్లు స్వీకరించి పోటీకి సిద్ధం చేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల కో–ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మున్సి పోల్స్ శంఖారావాన్ని పూరించారు.ఈ సందర్భంగా తెలంగాణ జనసేన పార్టీ యువజన విభాగం అడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ పార్టీని బలంగా నారాయణపేట జిల్లా లో జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే నాయకత్వాన్ని తయారు చేయాలని పార్టీ సిద్ధాంతాల కోసం పవన్ కళ్యాణ్ సేవాగుణం సనాతన ధర్మం రక్షించే నాయకుడు అన్నారు. ఆయన అడుగు జాడల్లో యువత ముందుకు రావాలని మున్సిపల్ ఎలక్షన్ లో పోటీ చేయడానికి నారాయణపేట, మద్దూరు, కోస్గి,మక్తల్,ఆత్మకూరు, అమరచింత లో జనసేనపార్టీ అన్ని వార్డుల్లో పోటీ చేయడానికి సిద్దంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో మక్తల్ నియోజకవర్గ జనసేన నాయకులు నారాయణపేట జనసేన నిజకవర్గ ఇంచార్జ్ కూకట్పల్లి నియోజకవర్గ నాయకులు అన్ని మున్సిపల్ వార్డ్ లో పోటీ చేసే అభ్యర్థులు జనసైనికులు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న సామాజికవేత్త



**గద్వాల, వుదయం**

ధరూర్ మండలం పెద్ద చింతరేవులలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం ప్రముఖ సామాజికవేత్త చుక్క సుదర్శన్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీకాంత్ జోషి తీర్థప్రసాదం అందజేసి, శాలువాతో సత్కరించారు.

# అంగన్వాడి సెంటర్ లో ఘనంగా బాలికల దినోత్సవం

**అందోల్, వుదయం**



మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రమైన అల్లాదుర్గం, రాంపూర్, గ్రామంలో శనివారం ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు.బాలిక సంరక్షణ, రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, బేటి బచావో బేటి పడావో, కిశోర వికాసం,అంగన్వాడి సెంటర్ ద్వారా పౌష్టికాహారాన్ని అందజేసి, సంక్షేమ పథకాల ద్వారా బాలికల అభివృద్ధికి తోడ్పడుతున్నాయి. ఈజాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు వివిధ రకాల ఆట పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమం అంగన్వాడీ టీచర్లు సైదా బేగం , బి సంతోష,బి సుజాత,బి భారతి,వి సక్కుబాయి,బి మంజుల, బి శివ జ్యోతి,ఆయలు బీ పాషా, శాంతమ్మ పిల్లల తల్లులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే..

**నాగర్ కర్నూల్. వుదయం**



విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కాకతీయ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభాను వెలికి తీసేందుకు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా, కబడ్డీ, కోకో, క్రికెట్, క్యారం బోర్డ్, చెస్, ఫ్రాగ్ జంపింగ్ ,రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్, వంటి అనేక క్రీడా కార్యక్రమాలను పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే మానసికంగా, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు కీలక పాత్రను పోషిస్తాయని అన్నారు. కాకతీయ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. క్రీడా పోటీలు గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు బహుమతులతో పాటు మేడల్సును గణతంత్ర దినోత్సవం రోజు అందజేయడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ అన్నారు. పాఠశాల యాజమాన్య సభ్యులు శ్యామ్, రామకృష్ణ అంజాద్ అలీ, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



**నారాయణపేట, వుదయం**

స్థానిక సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శనివారం రోడ్డు భద్రతా అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రవాణా అధికారి మేఘా గాంధీ, ఆర్టీఏ సభ్యులు పోశాల్ రాజేష్, ఏఎంవీఐ సాయి తేజ, ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు గోవింద్, పాఠశాల ప్రధానాచార్యులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ రోడ్డు భద్రత అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన శిక్షల గురించి వివరించారు.హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను తెలుపుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడటం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటివి ప్రాణాంతకమని హెచ్చరించారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులకు హెల్మెట్‌ను బహుమతిగా ఇవ్వాలి అని కోరారు. రహవీర్ పథకం పథకం పై ప్రమాద బాధితులను కాపాడేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రహవీర్ పథకం గురించి, ప్రాణాలను నిలబెట్టే గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ఈ అవగాహనను తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవార్డు ఇన్చార్జి పోలేమునిగోవిందు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలను లబ్ధి చేకూర్చాలి..

## జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో సెర్ప్ సీఈవో

**నారాయణపేట, వుదయం**





తెలంగాణ ఇన్ క్లూజివ్ లైవ్లీవుడ్ ప్రోగ్రామ్ కింద నారాయణపేట జిల్లాలో ఎంపిక చేసిన నర్వ మండలంలో గుర్తించిన 903 కడు నిరుపేద కుటుంబాలకు ఇప్పటి వరకు అందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధి చేకూర్చాలని సెర్ప్ సీ.ఈ.వో దివ్య తెలిపారు. లైవ్లీ వుడ్ ప్రోగ్రామ్ కు సంబంధించిన నారాయణపేట వికారాబాద్ జిల్లాల కలెక్టర్ల తో సెర్ప్ సీ.ఈ.వో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నారాయణ పేట జిల్లాలోనీ నర్వ మండలంలో 903 నిరుపేద కుటుంబాలలో ఇంకా కొందరికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లేవని వారికి ఆయా పథకాలను అమలు చేయాలని సీఈవో సూచించారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. నర్వ మండలంలో ఎంపిక చేసిన నిరుపేద కుటుంబ సభ్యులకు అవసరమైన పథకాలన్నింటినీ అమలు చేయిస్తామని సీ ఈ వో కు తెలిపారు. సత్వరం సంక్షేమ పథకాల అమలుకు తగిన చర్యలు తీసుకునేలా సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే నర్వ మండలం లోని ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసి నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించేలా చూస్తామన్నారు. సేర్ప్ కు సంబంధించిన ఇతర కార్యక్రమాల అమలు పై వీసీ అనంతరం కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రాజేందర్ గౌడ్, డిఆర్డిఓ మొగులప్ప, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్, సీ ఎం వో రాజేందర్, డీ పీ ఎం జయన్న తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరు యూరో కిడ్జీ పాఠశాలలో ఫుడ్ కార్నివల్ విద్యార్థుల్లో ఉత్సాహం

**వుదయం, పటాన్చెరు:**

పటాన్చెరు పట్టణంలోని యూరో కిడ్జీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ మహేష్ గారు, సంజన గారి ఆధ్వర్యంలో ఫుడ్ కార్నివల్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ఏర్పాటు చేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.విద్యార్థులకు మరింత ఉత్సాహం కలిగించేందుకు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారి సతీమణి గూడెం యాదమ్మ గారు, అలాగే విక్రమ్ గారు, మాద్రి పృథ్వీరాజ్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థులు తయారు చేసిన వంటకాలను రుచి చూసి, వారి శ్రద్ధ, అభిరుచిని అభినందిస్తూ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, చిన్న వయసులోనే ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సృజనాత్మకత, బృందపని నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు. పిల్లలు చూపించిన ఆసక్తిని ప్రశంసించారు.ఈ ఫుడ్ కార్నివల్ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.



# స్వంత ఖర్చులతో గ్రామ అభివృద్ధికై సర్పంచ్ వై. శైలజా శ్రీనివాస్ రెడ్డి కృషి

**గద్వాల, వుదయం**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం లోని బిజ్వారం గ్రామంలో సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీలో నిధులు లేకున్నా తమ స్వంత ఖర్చులతో గ్రామ పంచాయతీ భవనానికి ప్రత్యేక పెయిటింగ్ రంగులు వేయించి ముస్తాబు చేయించారు. గ్రామ ప్రజల కోరికమేరకు గ్రామంలోని 12 వార్డులలో అన్ని విద్యుత్ స్తంభాలకు ప్రత్యేక ఎల్ఈడి లైట్ల ను వేయించారు. అదేవిధంగా



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా ప్రధాన ఏరియా అంబేద్కర్, వైఎస్సార్ చౌరస్తాలో వున్న విద్యుత్ స్థంబాలకు చూపరులను ఆకట్టుకునే విధంగా త్రివర్ణ జాతీయ జెండా కలర్ లో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిజ్వారం గ్రామాన్ని గ్రామ పెద్దల సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే మా ముందున్న లక్ష్యమని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో పనులు చేపడుతూగ్రామ ప్రజల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే మా కోరిక అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి బసిరెడ్డి, టి.కృష్ణమూర్తి, రాగిమాన్ శ్రీనివాస్ రెడ్డి, జె.సిద్దయ్య, మాజీ సర్పంచ్ బి.కృష్ణ, చిన్న బాల సాహెబ్, 7.వార్డ్ మెంబర్ హరీన్, కర్రెన్న, చాపకండ్ల అంజి, ఎస్.నాగేంద్ర, ఎస్.రాజు, ఎస్.విజయ్ తదితరులు పాల్గొన్నారు

# పురపాలక బరిలో విద్యావంతురాలు

**ఉన్నత విద్యావంతురాలు వైపే పోచమ్మ వాడ ప్రజల చూపు**

**గతంలో అనేక సేవా కార్యక్రమాలు పనిచేసిన అనుభవం**

**మచ్చలేని రాజకీయ జీవితం**

**మంథని,వుదయం జనవరి 24 :** మంథని: మంథని మున్సిపల్ ఎన్నికల బరిలో గాజుల సాహితీ సురేష్ ఉన్నారు. ప్రజా సేవ పనిచేసిన అనుభవం ఆమెకు కలిసొచ్చే అంశం. మచ్చలేని రాజకీయ జీవితం గాజుల దంపతుల సొంతం. ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు నిస్వార్థమైన సేవలు అందించారు. ప్రస్తుతం మున్సిపల్ 8 వార్డ్ మహిళా అభ్యర్థికి కేటాయించడంతో ఆమె బరిలో నిలుచున్నారు. ఎన్నికల్లో ఆశీర్వదించాలని మరింత అభివృద్ధి చేస్తానని ఒక్కసారి అవకాశం కల్పించాలని ఆమె కోరుతున్నారు. ప్రచారంలో సైతం ఆమె దూసుకవెళ్తున్నారు. ఉన్నత విద్య అర్హతలు కలిగిన సాహితీ వైపే వార్డ్ ప్రజలు మొగ్గు చూపుతున్నారు. ప్రజా సేవయే లక్ష్యంగా గాజుల దంపతులు ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందుండేవారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఖచ్చితంగా ఆమె విజయం సాధిస్తుందని పలువురు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.




# పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**మంథని, జనవరి 24 (వుదయం):** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. శనివారం మంథని మండలం ధర్మారం గ్రామంలో రాయినేని దేవేందర్ మరణించగ వారి పార్థీవ దేహాన్ని కి పుట్ట మధుకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి అంతిమ యాత్ర లో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.

# ధర్మపురి నరసింహుని క్షేత్రంలో వివిధ పనులకు టెండర్ల ఆహ్వానం



**ధర్మపురి, జనవరి 24 (వుదయం ప్రతినిధి):** జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో 202627 ఆర్థిక సంవత్సరా నికి గాను వివిధ వస్తువుల సరఫరా, సేవల నిర్వహణ కు ఆలయ అధికారులు టెండర్లను ఆహ్వానించారు. ఈ మేరకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.టెండర్ల కాలపరిమితి ఏప్రిల్ 1, 2026 నుండి మార్చి 31, 2027 వరకు. దరఖాస్తు గడువు జనవరి 21 నుండి ఫిబ్రవరి 4, 2026 వరకు అని తెలిపారు.టెండర్లను సీరియల్ నంబర్ 1 నుంచి 9 వరకు ఆన్‌లైన్ (ఈప్రొక్యూర్‌మెంట్) ద్వారా, 10 నుంచి 14 వరకు సీల్డ్ కొటేషన్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. టెండర్లు ప్రధాన అంశాలైన ఆలయ అవసరాల కోసం కిరాణా సామాగ్రి (ప్రొవిజన్ ఐటమ్స్), పూలదండలు, పాలు, పెరుగు, కూరగాయల సరఫరా తో పాటు సెక్యూరిటీ గార్డులు, లేబర్ సేవల కోసం టెండర్లు దాఖలు చేయవచ్చు. వీటితో పాటు ఎలక్ట్రికల్ వస్తువులు, టికెట్ బుక్కుల ప్రింటింగ్, ఫ్లెక్సీ బ్యానర్ల తయారీకి కూడా అవకాశం కల్పిం చారు.భక్తులు మొక్కుబడిగా సమర్పించిన మిశ్రమ బియ్యం, బెల్లం సేకరణతో పాటు ఖాళీ నూనె డబ్బాల కొనుగోలుకు సంబంధించి సీల్డ్ కొటేషన్లను ఆహ్వానించారు. ఆయా పనులను బట్టి ఈ.ఎం.డీ, ప్రాసెసింగ్ ఫీజులను నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ఆసక్తి గల కాంట్రాక్టర్లు, సరఫరాదారులు నిర్ణీత గడువులోగా తమ టెండర్ల ను సమర్పించాలని ఈఓ తెలిపారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి



- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ ,జనవరి 24(వుదయం ):** 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని, "ARRIVE ALIVE" అవగాహనా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు."హెల్మెట్ ధారణ ప్రాణరక్ష కలెక్టర్ పమేలా సత్పతి"ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. డీజీపీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'ARRIVE ALIVE' కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలు అవుతోందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా మన దేశంలో 22 కోట్ల 10 లక్షల బైక్‌లు ఉన్నాయని, ప్రమాదాలు జరిగినప్పుడు తలకి గాయం కాకుండా ఉంటే ప్రాణాపాయం తప్పుతుందని గుర్తుచేశారు. వాహనదారులు వ్యక్తిగత భద్రత పాటిస్తూనే, ఇతరులను కూడా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న వారికి పోలీస్ శాఖ తరపున హెల్మెట్లను పంపిణీ చేశారు."90 శాతం ప్రమాదాలను నివారించవచ్చు సీపీ గౌష్ ఆలం "కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ గతేడాది గణాంకాలను వివరించారు. గత ఏడాది కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 200 మంది మరణించగా, అందులో 40 శాతం (80 మంది) టూ వీలర్ వాహనదారులే. మరణించిన వారిలో 90 శాతం మంది హెల్మెట్ ధరించక పోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటిస్తే 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కొనసాగిన ర్యాలీ మార్గం: పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ.. బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోట, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్, కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, కమాన్ చౌరస్తా మీదుగా సాగి తిరిగి పరేడ్ గ్రౌండ్‌లో ముగిసింది.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్ మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దిపేటలో ఘనంగా సడక్ సురక్ష అభియాన్





**సిద్దిపేట జనవరి 24 (వుదయం):** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 సందర్భంగా అవగాహన ర్యాలీసిద్దిపేట పట్టణంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026సందర్భంగా సిద్దిపేట ఆర్టీఏ సమక్షంలో సడక్ సురక్ష అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ రవీందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థిని-విద్యార్థులతో కలిసి ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారులపై సైకిళ్లపై ర్యాలీగా సాగిన విద్యార్థులు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, అనుభవం లేని డ్రైవింగ్ ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని విద్యార్థులు నినాదాల ద్వారా వివరించారు. అలాగే డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం వలన తమకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించడం, వేగ నియంత్రణ పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని స్పష్టం చేశారు.

# సిద్దిపేట పట్టణంలో రోడ్డు భద్రతకు ము

- అప్రమత్తతతో ప్రమాదం తప్పించిన హర్షద్

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి, జనవరి 24:** సిద్దిపేట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో చెట్టుకు వేలాడుతూ రోడ్డుపై అడ్డంగా ఉన్న మాంజాదారం వాహనదారులు, ప్రజలు, ముఖ్యంగా చిన్నారులకు ప్రమాదకరంగా మారింది. ఈ విషయాన్ని గమనించిన పట్టణానికి చెందిన హర్షద్ వెంటనే స్పందించి చెట్టుకు వేలాడుతున్న మాంజను తొలగించారు.అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో హర్షద్ చేసిన ఈ చర్యతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు, కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యంగా స్కూల్‌కు వెళ్లే చిన్నారులకు, ద్విచక్ర వాహనదారులకు ఎదురయ్యే ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.హర్షద్ చేసిన సమయోచిత చర్యకు అక్కడ ఉన్న కాలనీవాసులు, వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ప్రజా భద్రత పట్ల ఆయన చూపిన బాధ్యతాభావం అందరికీ ఆదర్శంగా నిలిచిందని వారు పేర్కొన్నారు.ఈ ఘటనకు సంబంధించిన చిత్రాలు కెమెరాకు చిక్కాయి.



# పదోవ తరగతి విద్యార్థులకు ప్రజాస్వామ్యంపై అవగాహన





**సిద్దిపేట ప్రతినిధి, జనవరి 24,(వుదయం) :** సిద్దిపేట పట్టణంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఇందిరానగర్ పాఠశాలలో, పీఎం శ్రీ పథకంలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియ, ఓటు విలువపై ప్రాయోగిక అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు మాక్ ఎలక్షన్‌ను నిర్వహించారు.ఈ మాక్ పోలింగ్‌లో స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు సీవీ రామన్, అబ్దుల్ కలాం, రవీంద్రనాథ్ ఠాగూర్, శకుంతలాదేవి, ధ్యాన్ చంద్ హౌస్ కెప్టెన్ల ఎన్నికల కోసం పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు ఆధార్ కార్డు ఆధారంగా తమ గుర్తింపును నిర్ధారించుకుని ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ ప్రక్రియను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా బ్యాలట్ పేపర్లు, పోలింగ్ బూత్ విధానంతో నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఎన్నికల విధానంపై ఆసక్తి పెంచడంతో పాటు బాధ్యతాయుతమైన ఓటర్లుగా తీర్చిదిద్దే దిశగా ఉపయోగపడిందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, “ఇలాంటి మాక్ పోలింగ్ కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత భావం, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయి” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పీఎం శ్రీ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సమగ్ర విద్యతో పాటు సామాజిక అవగాహన కల్పించడంలో. జడ్పీ హెచ్ ఎస్ ఇందిరానగర్ పాఠశాల, ముందంజలో ఉందని వారు అభిప్రాయపడ్డారు.

# వనదేవతల జాతర ఏర్పాట్లు

**ధర్మపురి, జనవరి 24(వుదయం ):** ధర్మపురి గోదావరి తీరంలో వెలసిన శ్రీ సమ్మక్కసారలమ్మ వనదేవతల జాతర ఈనెల 28 నుంచి ప్రారం భం కానున్నాయి. మంత్రి అడ్లూరి. జనవరి 28 బుధవారం ఉదయం పొలిమేర బంధన, అంకమ్మ, లక్ష్మీ దేవత, ఎల్లమ్మ పండవండ్ల పూజలతో జాతర ప్రారంభం. జనవరి 29 గురువారం సాయంత్రం 6 గంటలకు భరిణె కుండలు, భరిణె గద్దె నిండుకొనుట.రాత్రి 9 గంటలకు సారలమ్మ దేవత గద్దె నిండుకొ నుట.వేకువజామున 4 గంటలకు సమ్మక్క దేవత గద్దెపైకొలువు తీరడం.జనవరి 30,31 భక్తుల పూజలు, మొక్కుల సమర్పణ. ఫిబ్రవరి 1 ఆదివారం అమ్మవార్ల వన ప్రవేశం తో జాతర ముగుస్తుంది.



# ఆర్రైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

## సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల జనవరి 24 (వుదయం ప్రతినిధి) :** రోడ్డు ప్రమాదాలను నియంత్రించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని లక్ష్యంతో పోలిచాక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్రైవ్ అలైవ్ ఏ క్యాంపెనింగ్ ఫర్ సేఫ్ రోడ్స్ ఇన్ తెలంగాణ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం రాయికల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ డిఎస్పి రఘు చందర్ అదన కలెక్టర్ రాజా గౌడ్ లతో కలిసి ఆర్రైవ్ అలైవ్ పోస్టులను ఆవిష్కరించారు అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చునని స్పష్టం చేశారు రోడ్డు ప్రమాదాల నివారణ ఒక పోలీస్ శాఖ వారి బాధ్యత కాకుండా ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకొని రోడ్డుపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ డీఎస్పీ రఘు చందర్ కలెక్టర్ రాజా గౌడ్ పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆకలి తీర్చాలనే ఆలోచన చాలా గొప్పది

- దాతలు ముందుకు వచ్చి సాయం అందించాలే
- ఏటా నావంతుగా రూ.50వేల ఆర్థికసాయం అందిస్తా
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**జయశంకర్ భూపాలపల్లి జనవరి 24(వుదయం ):** ఆత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి వచ్చే వారి ఆకలి తీర్చాలనే ఆలోచన చాలా గొప్పదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఫౌండేషన్ ద్వారా ఉచిత భోజనం పంపిణీ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి రోజు అందరి ఆకలి తీర్చుతున్న ఐలి మారుతి సంకల్పం చాలా గొప్పదన్నారు. దాతలు సహాకారం అందించకపోయినా భూమి, కారు అమ్మి ఇలాంటి సేవ చేయడం అభినందనీయమని అన్నారు. ఆస్పత్రికి ఎక్కువగా ఇబ్బందులతో ఉన్నవారే వస్తుంటారని, హడావుడిలో వచ్చి ఆకలితో ఇబ్బందులు పడుతుంటారని, అయితే ఆకలి తెలిసిన బిడ్డగా తనవంతుగా ఎంత వీలైతే అంతమంది ఆకలి తీర్చాలని మారుతి ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. అనాధ పిల్లలకు ఇళ్లు కట్టించినట్లు ఇటీవల సోషల్ మీడియాలో చూశానని ఆయన అన్నారు. తాను సైతం ఆకలి తెలిసిన బిడ్డగా పేదలకు సేవలందించానని, తన తల్లి పేరున అనేక సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎంత మంది వ్యాపారులు, సేవలు చేసేవారు ఉంటారని, దేవుడికి సమర్పించే కానుకల్లో కొంతబాగంగా ఇలాంటి సేవలు అందించే వారికి ఇస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను సైతం తనవంతుగా ప్రతి ఏటా రూ.50వేలు ఫౌండేషన్‌కు సేవా కార్యక్రమాల నిర్వహణకు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు అందరి సహకారం అవసరమని, తాను ఇలాంటి సేవ చేసే వారికి అవసరమైన ప్రోత్సాహం అందిస్తానని ఆయన చెప్పారు. ఆనాడు తన తల్లి ఇంటికి వచ్చిన వాళ్లకు గంజి, అంబలి పోసేదని గొప్పగా వీధి వాళ్లు చెప్తుంటారని, ఈ క్రమంలోనే తాను తన తల్లి పేరున సేవలు అందించానని తెలిపారు.స్వచ్ఛందంగా సేవ చేస్తూ పేదవారి ఆకలి తీర్చేవారికి దాతలు ముందుకు వచ్చి సాయం అందించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం జయ శంకర్ ఫౌండేషన్ చైర్మన్ మారుతి తోపాటు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అడవిలో అడుగుల వేట


- ముమ్మరంగా వన్యప్రాణుల గణన



**ధర్మపురి,జనవరి 24(వుదయం):** ధర్మపురి అటవీ శాఖ పరిధిలో వన్యప్రాణుల లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా సాగుతోంది. జాతీయ స్థాయి వన్యప్రాణుల గణన (ఏఐటీఈ-2026)లో భాగంగా అధికారులు,సిబ్బంది అడవిని జల్లెడ పడుతున్నారు. జగిత్యాల జిల్లా అటవీశాఖ అధికారి రవి ప్రసాద్,పర్యవేక్ష ణలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి.శ్రీనాథ్ ఆధ్వర్యంలోనెరెళ్ల సెక్షన్‌లోని చిన్నాపూర్,నెరెళ్ల,తుమ్మెనాల,దోనూర్, ధర్మపురి బీట్లలో శనివారం ఈ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి రవిపసాద్ మాట్లాడుతూ మాంసాహార జంతువుల ఉనికిని గుర్తించేం దుకు అటవీ సిబ్బంది శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తున్నా రు. అడవిలోని సహజ సిద్ధమైన నీటి వాగులు, కాలిబాటలు,ఎడ్లబండి దారు ల వెంట అన్వేషణ సాగిస్తు న్నామని, జంతువుల అడుగు జాడలు,మలము, చెట్లపై గోర్ల గీతలు,అరుపుల ఆధారం గా వాటి ఉనికిని రికార్డు చేస్తున్నామ న్నారు. నేరుగా కనిపించే జంతువు ల వివరాలను ప్రత్యేక యాప్‌లలో నమో దు చేస్తున్నామని, ప్రతి నాలుగు ఏళ్లకోసారి దేశవ్యాప్తంగా ఒకే సమ యంలో నిర్వహించే ఈ గణన ద్వారా అడవుల్లో వన్యప్రా ణుల సాంద్రత, పర్యావరణ సమతుల్యతపై స్పష్టమైన అంచనాకు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి మీస.సదా శివుడు,బీట్ అధికారులు రవీందర్, జీవన్, బేస్ క్యాంప్ సిబ్బంది కిరణ్ పాల్గొన్నారు.

# గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

- దరఖాస్తులకు నేటితో ముగియనున్న గడువు



**మంథని, జనవరి 24 (వుదయం ):** తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీ సెట్) 2026 ద్వారా 2026 2027 వచ్చే విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి నుండి 9వ తరగతి చదువుకునే విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నట్లుగా పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ సమన్వయ అధికారి వుటూరి శ్రీనాథ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఆదివారం చివరి తేదని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు అర్హత పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని ఆయన వివరించారు. అర్హత గల విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోగలరని ఆయన సూచించారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ పరీక్ష ద్వారా సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, జనరల్ వెల్ఫేర్ ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన పరిగణలోకి తీసుకుంటామన్నారు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో రాష్ట్రస్థాయి మెరిట్ ఆధారంగా పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దగ్గర్లోని మీసేవ, ఇంటర్నెట్ కేంద్రాలను సంప్రదించవలసిందిగా ఆయన సూచించారు. ఒక విద్యార్థి ఒక ఫోన్ నెంబర్ మీద మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన గుర్తు చేశారు. దరఖాస్తు చేసుకునే సమయంలో అభ్యర్థి ఫోటో, సంతకం, అభ్యర్థి కుల, ఆదాయ, జనన ధ్రువీకరణ పత్రాలు, గత సంవత్సరం స్టడీ సర్టిఫికెట్, దరఖాస్తు రుసుం 100 రూపాయలుగా ఉంటుందని ఆయన వివరించారు.

# సాఫ్ట్‌బాల్‌లో గట్లమల్యాల విద్యార్థుల సత్తా



- రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం

**వుదయం , సిద్దిపేట ప్రతినిధి, జనవరి 24:** రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడా పోటీల్లో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో రెండో స్థానాన్ని సాధించారు.భారతీయ పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్ జి ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన 17 ఏళ్ల లోపు 69వ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు ఈ నెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిజామాబాద్‌లో జరిగాయి. ఈ పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా తరపున గట్లమల్యాల పాఠశాలకు చెందిన బి.ఈశ్వరి, ఎం.వైష్ణవి, డి.అను, బి.హరిని ప్రియ, బి.షణ్ముఖ ప్రియ, ఎస్.కిరణ్వి పాల్గొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు మొత్తం ఐదు మ్యాచ్‌లు ఆడగా, ప్రతి మ్యాచ్‌లోనూ గట్లమల్యాల విద్యార్థులు చూపిన ప్రతిభ జట్టు విజయానికి కీలకంగా నిలిచింది. క్వార్టర్ ఫైనల్‌లో మహబూబ్‌నగర్ జట్టుపై, సెమీ ఫైనల్‌లో ఆదిలాబాద్ జట్టుపై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్‌లో నిజామాబాద్ జట్టుతో పోటీపడి ఉత్కంఠభరితంగా ఆడి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది.ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన గట్లమల్యాల విద్యార్థులను, వారికి శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు దర్శనాల రాజ్‌కుమార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసు రమేశ్, గ్రామ సర్పంచ్ ఇంగ నరేశ్, ఉప సర్పంచ్ తిప్పని శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బానోతు సరోజిని తదితరులు అభినందించారు.గట్లమల్యాల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సాధించిన ఈ విజయం గ్రామానికే గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# బిజెపిలోకి బిఆర్ఎస్ కౌన్సిలర్ దంపతులు



- జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు సమక్షంలో చేరిక

**ధర్మపురి, జనవరి 24 (వుదయం ప్రతినిధి):** ధర్మపురి పట్టణంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతు న్నాయి. శనివారం బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు సమక్షంలో మెట్ పల్లిలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ కౌన్సిలర్ కొంపల పద్మ తిరుపతి దంపతులు కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రామ సుధాకర్ రావు నేతృత్వంలో వారు పార్టీలో చేరగా, వారికి యాదగిరి బాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ధర్మపురి మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలు ఉండబోతున్నా యని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్, తాజా మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బత్తిని అరుణ, బుగ్గారం మండల అధ్యక్షుడు శ్రీధర్,మంచే రాజేష్, జిల్లా యువ నాయకుడు నల్లవెల్లి సుజన్ రెడ్డి, కందాల నరసింహ మూర్తి, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమాందాస్ సత్య నారాయణ, బీజేవైఎం నాయకులు మండలజీ సూరజ్, సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్, కొత్తకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలిక దినోత్సవం పై అవగాహన సదస్సు




**కరీంనగర్, జనవరి 24,(వుదయం)** జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బొమ్మకల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ ఆధ్వర్యంలో చట్టాల పై అవగాహన సదస్సు నిర్వహించారు, భారత రాజ్యాంగం బాలికలకు కల్పిస్తున్న హక్కుల గురించి, బాల్య వివాహాల నిరోధక చట్టం, బాలికల పై లైంగిక వేధింపుల ను ఎదుర్కోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు, విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ తణుకు మహేష్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతపై అవగాహన పెంచడమే 'అర్రైవ్ అలైవ్' లక్ష్యం




- **బెజ్జంకి పోలీసుల వెల్లడి**

**సిద్దిపేట, జనవరి 23 (వుదయం ):** సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు, ఏసిపి సూచనలతో సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం మోడల్ స్కూల్ ప్రాంగణంలో శనివారం 'అర్రైవ్ అలైవ్' పేరిట రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట సిఐ శ్రీను మరియు బెజ్జంకి ఎస్సై సౌజన్య విద్యార్థులు, ప్రజలను ద్దేశించి మాట్లాడుతూ రోడ్డు నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ వినియోగించాలని, అతివేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. ముఖ్యంగా డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్లు వాడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని వారు హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజల్లో చైతన్యం పెంచి, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో పాఠశాల "తరంగ్" వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్, జనవరి 24 (వుదయం ):** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నైతిక విలువల పట్ల అవగాహన కల్పించాలని మరియు సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా ప్రోత్సాహం అందించాలని డి.సాధన , చైర్ పర్సన్ LRAT మరియు అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్, కరీంనగర్ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో స్థానిక రేకుర్తి రోడ్ లో గల ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో వేడుకగా నిర్వహించినటువంటి "తరంగ్" పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సమాజం గురించి అవగాహన కల్పించాలని మరియు చక్కటి ప్రణాళికల ద్వారా విజయం సాధించడం లక్ష్యంగా ప్రోత్సాహం అందించడం ద్వారా సమాజంలో సుస్థిర స్థానాన్ని పొందుతారని వారు చెప్పారు తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు కావలసినటువంటి వనరులను సమకూర్చి వారిని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ ఉండాలని చెప్పారు.విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వినోదంతో పాటు చదువు పట్ల ఆసక్తి కలుగుతుందని మరియు విజయాలను చాలా సులభంగా సాధించగలుగుతారని వారు తెలుపుతూ క్రమశిక్షణతో పాటు అంకితభావం కలిగినటువంటి విద్యార్థులకు అద్భుతమైన భవిష్యత్తు ఉండడమే కాకుండా పటిష్టమైన స్థానాలలో ఉంటారని వారు చెప్పారు ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల మాటలను అనుసరించాలని మరియు ఉపాధ్యాయులు బోధించినటువంటి విషయాలను సాధన చేసి ఘనవిజయాలను సొంతం చేసుకోవాలని వారు సూచించారు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చక్కటి విద్యను అందించడం జరుగుతుందని మరియు వారు వివిధ స్థాయిలలో స్థిరపడడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలని మరియు తరగతి గదిలో బోధించిన విషయాలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని తద్వారా వాటిలో పట్టు సాధించగలుగుతారని చెప్పారు నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని మరియు పుస్తక పఠనాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని మరియు నైతిక విలువలను పెంపొందించవలసినటువంటి అవసరం చాలా ఉందని వారు గుర్తు చేశారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని ప్రదర్శించినటువంటి పలు అవగాహన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు







## తెలంగాణ రాజ్యాధికార పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





- **బహుజన రాజ్యమే లక్ష్యంగా.. పల్లె పల్లెనా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎగురవేయాలి**

**జగదేవపూర్, జనవరి 24 (వుదయం):** సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలోని పలుగుగడ్డ గ్రామంలో శనివారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) ముఖ్య నాయకుల సమక్షంలో గ్రామ కార్యవర్గాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో ఎన్నుకున్నారు. పార్టీ మండల అధ్యక్షులు గడ్డం సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సయ్యద్ బాబా, రాయపోల్ మండల అధ్యక్షులు కనకయ్యల పర్యవేక్షణలో ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది. పలుగుగడ్డ గ్రామ నూతన కార్యవర్గం గ్రామ అధ్యక్షులుగా గువ్వ కనకరాజు, ఉపాధ్యక్షులుగా నర్ర అర్జున్, ప్రధాన కార్యదర్శిగా అరుముల్ల నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే అధికార ప్రతినిధిగా లోకుల సాయిరాం, పనితీరు అధ్యక్షులుగా కుక్కల సురేష్, కార్యదర్శిగా అరుముల్ల ప్రసాద్ కుమార్, సహాయ కార్యదర్శిగా తన్నీరు ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు.యువజన విభాగం అధ్యక్షులుగా నర్ర కరుణాకర్, ఉపాధ్యక్షులుగా నాగపురి ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా లింగాల నితిన్, ప్రచార కార్యదర్శిగా దేవుని గణేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా నర్ర శ్రీకాంత్, కుక్కల సాయి కుమార్, నర్ర కిరణ్, పిట్టల నవీన్, తన్నీరు ఆంజనేయులు, నాగపురి సుదర్శన్, నర్ర గణేష్‌లను నియమించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గడ్డం సురేందర్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల తలరాతలను మార్చి, వారికి రాజ్యాధికారాన్ని అందించడమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న ఈ పార్టీని స్థాపించారని కొనియాడారు. పార్టీని అట్టడుగు స్థాయి నుండి బలోపేతం చేసేందుకు ఈ కమిటీల నిర్మాణం చేపట్టామని, జగదేవపూర్ మండలంలోనే తొలి కమిటీని పలుగుగడ్డలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల పనితీరు అధ్యక్షులు పిట్టల లక్ష్మణ్, నాయకులు హరీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మున్సిపాలిటీలో ఎగిరేది బిజెపి జెండానే

- **బీజేపీ రాష్ట్ర నాయకులు దారం గురువారెడ్డి**

**గజ్వేల్, జనవరి 24 (వుదయం):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో బిజెపి ప్రభంజనం సృష్టించి, అత్యధిక వార్డుల్లో ఘనవిజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దారం గురువారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. గజ్వేల్‌లో బీజేపీ సీనియర్ నాయకులు కుడిక్యాల రాములు మరియు ఇతర పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పేరుతో గజ్వేల్ నియోజకవర్గంలో భారీగా అక్రమాలు, అవినీతి జరిగాయని, ప్రజలు వీటన్నింటినీ గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.అదేవిధంగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతూ.. ఆరు గ్యారంటీలు, 420 దొంగ హామీలతో ఆ పార్టీ ప్రజలను వంచిస్తోందని ధ్వజమెత్తారు. అమలుకు సాధ్యం కాని హామీలతో పబ్బం గడుపుతున్న కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో చుక్కెదురవుతుందని, ఆ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవని విమర్శించారు. కేంద్రంలో మరియు రాష్ట్రంలో బిజెపి పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయని, గజ్వేల్ గడ్డపై కచ్చితంగా బిజెపి జెండా ఎగురుతుందని దారం గురువారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పౌష్టికాహారం పంపిణీ



**సిద్దిపేట జనవరి 24 (వుదయం) :** సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 165 మంది విద్యార్థినీలకు సాయంకాల ప్రత్యేక తరగతుల నిమిత్తం పౌష్టికాహార స్నాక్స్‌ను సిద్ధ రామేశ్వర రాజేశ్వర ఫౌండేషన్ అధ్యక్షులు, 1972 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థి, ఆల్ ఇండియా వైశ్య వరిష్ఠ మహాసభ అధ్యక్షులు మురం శెట్టి రాములు (తాత) ఏర్పాటు చేశారు. విద్యార్థినీలు బాగా చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మురం శెట్టి రాములు, మాట్లాడుతూ, విద్యార్థినీలు కష్టపడి చదివి అత్యధిక మార్కులు సాధించి పాఠశాల గౌరవాన్ని, సిద్దిపేట కీర్తిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టాలని కోరారు. ఇలాంటి సహాయ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయని తెలిపారు.వార్డ్ కౌన్సిలర్ పూర్ణిమ ఎల్లం యాదవ్, మాట్లాడుతూ, విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నీలగంటి మనోహర్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ బాల సరస్వతి, స్టాఫ్ సెక్రటరీ ఉదయశ్రీ, సీనియర్ ఉపాధ్యాయులు కోట ప్రభు, అశోక్ రెడ్డి, మల్లయ్య, సిద్ధేశ్వర్, సరస్వతి జ్యోతి, కాత్యాయని, రాజేందర్, ఫహీమ్, పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల సహృదయంతో సాయంకాల స్నాక్స్ పంపిణీ చేసిన మురం శెట్టి రాములు, అభినందిస్తూ పాఠశాల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## విబిజి రామ్‌జీ' చట్టంతోనే ఉపాధి కూలీలకు మేలు



- **బిజెపి మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి**

**గజ్వేల్, జనవరి 24 (వుదయం ) :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'విబిజి రామ్‌జీ' చట్టం ఉపాధి కూలీల జీవితాల్లో వెలుగులు నింపుతుందని బిజెపి వర్గల్ మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలంలోని మైలారం గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలను కలిసి, ఈ చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పని దినాలను 100 నుండి 125 రోజులకు పొడిగించడం పట్ల కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అయితే, కాంగ్రెస్ పార్టీ ఈ చట్టంపై అనవసర దుష్ప్రచారం చేస్తూ సామాన్యులను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. మహాత్మా గాంధీ కలలు కన్న రామరాజ్యం కాంగ్రెస్ పార్టీకి నచ్చడం లేదని, కనీసం గాంధీజీ సమాధిపై ఉన్న "హే రామ్" అనే మాటను కూడా వారు సహించలేకపోతున్నారని విమర్శించారు.సమాజంలో సానుకూల మార్పు కోసమే 'విబిజి రామ్‌జీ' అని పేరు పెట్టామని, కాంగ్రెస్ తన సంకుచిత స్వభావాన్ని వీడి అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు.అండగా ఎంపీ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు, కూలీలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అసత్య ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షులు ఎర్రవాడ ప్రవీణ్, గ్రామ బూత్ అధ్యక్షులు నర్ర రవి, నాయకులు లింగ నరేష్, లింగ భాను, దండు విఠల్, గడ్డం హరీష్, కనకయ్య మరియు గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయితీల అభివృద్ధిలో సర్పంచ్ లదే ప్రధాన భూమిక



- **జిల్లా కలెక్టర్ కె. హరిత**

**ఆసిఫాబాద్, జనవరి 24, (వుదయం );** పంచాయితీల అభివృద్ధిలో సర్పంచ్ లదే ప్రధాన భూమిక అని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల మైనారిటీ సంక్షేమ పాఠశాలలో పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో కాగజ్ నగర్ డివిజన్ లోని కాగజ్ నగర్, దహేగాం, బెజ్జూర్, చింతల మానేపల్లి, కౌటాల మండలాలకు చెందిన సర్పంచ్ లకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే కీలక పాత్ర అని, గ్రామాలలో నెలకొన్న సమస్యలపై సర్పంచ్ లకు పూర్తి అవగాహన ఉంటుందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని, పంచాయితీలలో ఆదాయ వనరులు పెంచుకోవాలని, గ్రామాలలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు కనీస సౌకర్యాలు అందే విధంగా చూడాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, ఇందిరమ్మ ఇండ్లు పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయాలని, గ్రామాలలో రైతులు ఒకే రకమైన పంట మాత్రమే కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించి ఆర్థిక అభివృద్ధి చెందేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పంచాయితీ విధులు, అధికారాలు, ప్రజా సంక్షేమంపై అందిస్తున్న ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, డివిజనల్ పంచాయతీ అధికారులు ఉమర్ హుస్సేన్, హరి ప్రసాద్, 5 మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, శిక్షకులు, సర్పంచ్ లు పాల్గొన్నారు.



## నిట్టూరు పంచాయతీ జాయింట్ చెక్ పవర్ బిఆర్ఎస్ సభ్యుడికే

**పెద్దపల్లి జనవరి 24(వుదయం) :** పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామ పంచాయతీ మూడవ వార్డు మెంబర్ వేల్పూరి సంతోష్‌రావుకు సర్పంచ్ తో పాటు జాయింట్ చెక్ పవర్ ఇచ్చారు. గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తన పదవికి రాజీనామా చేయడంతో ఈ ఖాళీ ఏర్పడింది. దీంతో శనివారం గ్రామపంచాయతీలో సమావేశమైన సభ్యులు వేల్పూరి సంతోష్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీ సర్పంచ్ ఆకుల సువర్ణ తో పాటు వార్డు సభ్యుడు వేల్పూరి సంతోష్ రావుకు జాయింట్ చెక్ పవర్ ఇవ్వడంతో టిఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు క్రమశిక్షణే పునాది




- **సర్పంచ్ శ్రీవాణి హనుమంత్**

**గజ్వేల్,జనవరి 24 (వుదయం ) :** నేటి విద్యార్థులు రేపటి పౌరులని, వారు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని అక్కారం గ్రామ సర్పంచ్ శ్రీవాణి హనుమంత్ పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెతుకు లక్ష్మణ్ మరియు మంద రవి ఆధ్వర్యంలో స్కూల్ యూనిఫాంలు, బూట్లు, డ్రెస్ మెటీరియల్ మరియు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువును భారంలా భావించకుండా ఇష్టంతో చదవాలని, అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలుస్తూ, వారికి చేయూతనందించిన లక్ష్మణ్ మరియు రవిలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం వారి చదువుకు ఎంతో ప్రోత్సాహాన్నిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రఫియా, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, రామాగౌడ్, రాజు, ప్రసాద్, గౌలికర్ రాజు, వెంకటేష్ యాదవ్, రవి, నర్సింలు, రాఖీ, బుడిగే లక్ష్మణ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు తమ వంతు మద్దతును ప్రకటించారు.

## నూతన పోలీస్ కమిషనర్‌ను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు




**సిద్దిపేట , జనవరి 24 (వుదయం):** సిద్దిపేటకు నూతనంగా విచ్చేసిన రష్మీ పెరుమాళ్ , కమిషనర్ ఆఫ్ పోలీస్‌ను ఈరోజు సిద్దిపేట జిల్లా టీఎన్జీవోస్ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల భద్రత, సంక్షేమం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పెరుమాళ్, మాట్లాడుతూ, ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో కలెక్టరేట్ నుంచి పొన్నాల క్రాసింగ్ వరకు మహిళా ఉద్యోగుల భద్రత దృష్ట్యా ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తామని, అవసరమైతే అదనపు భద్రత కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు శ్రీ గ్యాదరి పరమేశ్వర్ , కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి , కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు నీలకంఠ మఠం నగేష్ , కార్యదర్శి చెవిటి సుమన్ , మహిళా ఉపాధ్యక్షురాలు విఠల్ ప్రియాంక, పాల్గొన్నారు.టీఎన్జీవోస్ నాయకులు ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథంతో స్పందించిన కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పెరుమాళ్,కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రూ.22.27 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

- **పెద్దపల్లి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా...**
- **వాడవాడలా తిరిగి అన్ని వాడల్లో అభివృద్ధి చేస్తా...**
- **మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి...**

**పెద్దపల్లి, జనవరి 24(వుదయం):** గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు...పెద్దపల్లి పట్టణంలోని 1వ వార్డులో 1.01 కోట్లు, 2వ వార్డులో 88.36 లక్షలు, 3వ వార్డులో 78.80 లక్షలు, 8వ వార్డులో 3.12 కోట్లు,9 వ వార్డులో 2.45 కోట్లు, 11 వ వార్డు లో 2.94 కోట్లు,14 వ వార్డు లో 89.77 లక్షలు,15 వ వార్డు లో 03.33 కోట్లు,16 వ వార్డులో 84.21లక్షలు,31 వ వార్డులో 2.96 కోట్లు, 32 వ వార్డులో 69.39 లక్షలు, 33 వ వార్డులో 69.94 లక్షలు మరియు 15,17 వార్డు ల్లో BT రోడ్ల నిర్మాణం కోసం 1.65 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయ రమణ రావు గారు..

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ...**

పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి తాను ప్రజల కోసం ఎలాంటి అభివృద్ధి పనులు అడిగినప్పటికీ కాదనకుండా మంజూరు చేస్తున్నారని చెప్పారు. పెద్దపల్లి అభివృద్ధి ధ్యేయంగా మరింత దూకుడుగా అడుగులు వేస్తున్నామని. అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యుఐడీఎఫ్) నిధులు రూ.63 కోట్లు పెద్దపల్లి పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేయించడం జరిగింది అని అన్నారు. పట్టణములో ఏ వార్డులో కానీ నిలిచిపోయిన సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు. ప్రజలకు సమన్యాయం చేయడం కోసమే పనిచేస్తున్నానని నాకు ఏ వ్యాపారాలు లేవని ఎప్పుడు ప్రజల తోటే మమేకమై మీ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నాను అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నా మీద ఉన్న అభిమానంతో మీరు నన్ను ఎమ్మెల్యే ను చేస్తే వాడవాడలా తిరిగి అన్ని వాడల్లో అభివృద్ధి చేస్తాను అన్నారు అలాగేపెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెద్దపల్లి పట్టణం సుందరంగా మారుతుందని గతంలో నిర్వీర్యం అయిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పెద్దపల్లి పట్టణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, 50 పడకల నుండి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన కోర్టు భవనం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేయడం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,10 లక్షల ఆరోగ్య శ్రీ. సన్న బియ్యం, రేషన్ కార్డు లతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు అందిస్తున్నామన్నారు...

అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు అని గుర్తు చేశారు. ఇతర పార్టీల అభ్యర్థులకు ఓటు వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధిని, ప్రతి సమస్యను తాను ప్రత్యక్షంగా చూస్తూ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజల కోసం ఒకవైపు అభివృద్ధి, ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న తమను గుర్తించాలని ఆయన మున్సిపల్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలకు, పెద్దపల్లి పట్టణ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తీర్చేందుకు కంటిమీద కునుకు లేకుండా పనిచేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు మున్సిపల్ సిబ్బంది మరియు మాజీ కౌన్సిలర్లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు మరియు పలు వార్డులా మహిళలు తదితరులు పాల్గొన్నారు...



